## 324 వ అధ్యాయం

## ٣٢٤ - بَابُ كَرَاهَةِ سَبِّ الدِّيكِ

## కోడి పుంజుని తిట్టటం అవాంఛనీయం

١٧٣٢ - عَنْ زَيْدِ بْنِ خَالِدٍ الْجُهَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا تَسُبُّوا الدِّيكَ، فَإِنَّهُ يُوقِظُ لِلصَّلَاةِ» رواه أبو داودَ بإسنادٍ صحيحٍ.

1732. హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ జుహనీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: “కోడి పుంజుని తిట్టకండి. అది నమాజ్‌కు మేల్కొలుపు తుంది”. (అబూదావూద్ దీనిని దృఢ మైన ఆధారాలతో వెలికితీశారు)

*(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

ఈ రోజుల్లో లౌడ్ స్పీకర్ల ద్వారా అజాన్ (నమాజ్ ప్రకటన) చెబుతున్నారు. అందుకని కోడికూత ప్రయోజనం మనకు బోధపడటం లేదు. ఈ లౌడ్‌స్పీకర్లు కనుగొనక ముందు ముఅజ్జిన్‌లు చేసే అజాన్ ప్రకటనలు మస్జిద్ చుట్టుప్రక్కల ఇండ్లకు మాత్రమే వినిపించేవి. అలాంటప్పుడు మస్జిద్‌కు దూరంగా ఉండే ప్రజల్ని ఈ కోడికూతలే తహజ్జుద్ కోసం, ఫజ్ర్ నమాజ్ కోసం మేల్కొలిపేవి. ఈ హదీసు ద్వారా బోధపడే మరొక విషయం ఏమిటంటే సత్కార్యంలో ఏ విధంగా పాలుపంచుకున్నవారయినా సరే- అందరినీ గౌరవించాలి. తాము కూడా ప్రజల సత్కార్యాల్లో పాలుపంచుకొని దేవుని దగ్గర మంచి ప్రతిఫలం పొందటానికి కృషి చేయాలి.